
2లో

## కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎస్పీ దామోదర్

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జులై : 27 శనివారం సంపుటి : 28 సంచిక : 179

# అధికారుల కు కల్ప వృక్షం లా బెల్ట్ షాపులు

## - విచ్చలవిడిగా లంచాల వసూళ్లు



(అగ్ని ప్రతినిధి, మార్కాపురం) మద్యం పాలసీ ఎలా ఉన్నా,అధికారంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా మద్యం శాఖ అధికారులు రెండు చేతులతో సంపాదిస్తున్నారు.గత ప్రభుత్వం లో బెల్ట్ షాపులుయధేచ్ఛగా నిర్వహించారు.ప్రభుత్వం మారింది.మద్యం పాలసీ పై ఇంకా స్పష్టత రాలేదు. అయినా సరే సెబ్ అధికారులు చేతి వాటం చూపిస్తున్నారు. మార్కాపురం డివిజన్ పరిధిలో ఉన్న బెల్ట్ షాపులు యధేచ్ఛగా మద్యం అమ్మకాలు సాగిస్తున్నాయి.వైన్ షాపుల్లో నుంచి మద్యం కొనుగోలు చేసి, అదనపు ధరలతో బెల్ట్ షాపుల యజమానులు అమ్మకాలు సాగిస్తున్నారు.ఒక్కో గ్రామంలో రెండు నుంచి మూడు బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు.ఒక్కో షాప్ యజమాని నెలకు 3 వేల నుంచి 5 వేల వరకు సెబ్ అధికారులకు లంచంగా ఇస్తున్నట్లు సమాచారం.మార్కాపురం డివిజన్ లో మొత్తం ఎన్ని గ్రామాలు ఉన్నాయి, ఒక్కో గ్రామంలో రెండు బెల్ట్ షాపులు ఉంటే, మొత్తం మీద

2లో

## హెూంమంత్రి వంగలపూడి అనిత ని కలిసిన ఎరిక్షన్ బాబు



అగ్ని న్యూస్,అమరావతి: సచివాలయంలోని హెూమ్ మినిస్టర్ వంగలపూడి అనిత ను యర్ర గొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యర్రగొండపాలెం మండలం వాదంపల్లి గ్రామంలో ఎన్నికల అనంతరం ఏర్పడిన గొడవలలో 28 మందిపై రౌడీషీట్లు తెరవడం జరిగిందని, వారిపై ఉన్న రౌడీ షీట్లను తీసివేసి కేసు కొట్టి వేయాలని ఎరిక్షన్ బాబు కోరారు.

## పొదిలి పియస్ ను తనిఖీ చేసిన ఎస్పీ దామోదర్


2లో

## యస్ సి హాస్టల్ ను సందర్శించిన సబ్ కలెక్టర్



అగ్ని న్యూస్,తర్లుపాడు: మండల కేంద్రం తర్లుపాడు గ్రామం లో గల స్మశాన వాటికను, పశు వైద్యాశాల ను, యస్ సి హాస్టల్ ను మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా సందర్శించారు. బ్రహ్మం గారి గుడి వెనక గల రోడ్డును, కాలువలను యస్ సి హాస్టల్ సమీపంలో ఉండటంతో శుభ్రం గా క్లీన్ చెయ్యాలని అధికారులకు సూచించారు. 2లో

## కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎస్పీ దామోదర్

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,ఒంగోలు: నూతన ఎస్పీ ఏఆర్ దామోదర్ శుక్రవారం జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ని కలెక్టరేట్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భం గా జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఎస్పీకి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపా రు. జిల్లాలో శాంతి భద్రతలు, పోలీస్ శాఖ, పరిపాలక అధికార యంత్రాంగం మ ధ్య సమన్వయము, జిల్లాకు సంబంధించి పలు అంశాలపై చర్చించారు.

## అధికారుల కు కల్ప వృక్షం లా బెల్ట్ షాపులు

మొదటి పేజీ తరువాయి

డివిజన్ అధికారులకు వస్తున్న లంచం ఎంత అనేది లెక్కలు కట్టవచ్చు. మార్కాపు రం సెబ్ ఆఫీసు లో వెంకన్న దర్శనం కానిదే బెల్ట్ షాపు లు కొనసాగడం కష్టమేనా అని డివిజన్ లో చర్చ సాగుతుంది. మొత్తం మీద బెల్ట్ షాపులు సెబ్ అధికారులకు కల్పవృక్షం లా మారింది అనేది అక్షర సత్యం.

## పొదిలి పియస్ ను తనిఖీ చేసిన ఎస్పీ దామోదర్

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్, పొదిలి : పొదిలి పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ ఆర్ దామోదర్ శుక్ర వారం ఆకస్మికంగా తనిఖీని చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నేరాల నియంత్రణ, అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాల కట్టడికి పటిష్ట చర్యలు తీసు కోవాలని సీఐ మల్లికార్జున ను, ఎస్సై కోటయ్య ను ఆదేశించారు.అసాంఘిక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దొంగతనాల పై ప్రత్యేక దృష్టి సారిం చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ సిబ్బందిని సద్వినియోగం చేసుకుని,నేరాల నియంత్రణకు పాటుపడాలని స్పష్టం చేశారు.

## యస్ సి హాస్టల్ ను సందర్శించిన సబ్ కలెక్టర్

మొదటి పేజీ తరువాయి

హాస్టల్ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఉన్నాయా లేదా అని పౌష్టికంగా ఆహారం వి ద్యార్థులకు అందిస్తున్నారా అనే వివరాలను హాస్టల్ వార్డెన్ ను అడిగారు. ఈ కార్య కమం లో ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, తహసీల్దార్ అబ్దుల్ హామీద్, ఎంపీడీఓ చంద్ర శేఖర్, పశు వైద్యాధికారి నందన, విఆర్ ఓ భాస్కర్ రెడ్డి, ఈఓఆర్డీ బాలకృష్ణ, పం చాయితీ కార్యదర్శి అచ్యుతరావు, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయి లు ముత్తోజు సుధాకర్, టీడీపీ నాయకులు అరికట్ల వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

పంతులు
మెస్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

## మార్కాపురంలో దొంగల హల్చల్




అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న హోల్ సేల్ పూల దుకాణం లో గురువారం రాత్రి చోరీ జరిగింది. పూల దుకాణం షట్టర్ తాళాలు పగలగొట్టి బీరువా లో ఉన్న ఒక లక్ష 50 వేల రూపాయల న గదును దొంగలు అపహరించుకు వెళ్లినట్లు యజమాని గుర్తించారు. పోలీసు స్టేషన్ ఎదురుగా ఉన్న షాప్ లో చోరీ జ రగడం పట్ల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.కాగా పోలీసులు చోరీపై ప్రత్యేక దృష్టి సారించారు అని సమాచారం .



## జిల్లాలో 34 మంది తహశీల్దార్లు రిలీవ్

అగ్ని న్యూస్, ఒంగోలు: సార్వత్రిక ఎన్నికల సమయంలో సొంత జిల్లాలో విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్లను మరొక జిల్లాకు ఉన్నతాధికారులు బదిలీ చేశారు. ఆ మేరకు బదిలీపై ప్రకాశం జిల్లా వచ్చిన 34 మంది తహసీల్దార్లను రిలీవ్ చేస్తూ కలెక్టర్ తమీమ్ అన్సారియా ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన తహసీల్దారులు వారి బాధ్యతలను కార్యాల యంలోని ఉప తహసీల్దారులకు అప్పగించాలని పేర్కొన్నారు.

## నియమ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి - ఎబివిపి



అగ్ని న్యూస్,ఒంగోలు: ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలను గుర్తించి వాటిపై చర్యలు తీసుకోవాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఒంగోలు శాఖ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ అంకిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా అనేక పాఠశాలలో పర్మిషన్లు లేకుండా తరగతులు నిర్వహిస్తున్నారు.అదేవిధంగా ప్రభుత్వం గుర్తింపు లేకుండా తరగతులు నిర్వహించడం, పుస్తకాలు అమ్మడం అదేవిధంగా అదిక ఫీజుల పేర్లతో తల్లిదండ్రుల యొక్క రక్తం పీలుస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థ లపై చర్యలు తీసుకోవాలని.ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదు పాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో , సుదర్శన్ రెడ్డి,గురునాథ్, ఆదిల్, పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

- ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు



అగ్ని న్యూస్,మార్కాపురం: పట్టణంలోని నవత, వీ.ఆర్.యల్, క్రాంతి వంటి పలు సరుకు రవాణా సంస్థల దుకాణాలను ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు తనిఖీ చేశారు. వ్యవసాయ అనుబంధ విత్తనాలు, ఎరువులు, ప్రభుత్వ నిషేధిత పురుగుమందుల అమ్మకాలు రవాణా చేయరాదని తెలియజేస్తూ, అలా రవాణా చేసినచో వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. డీలర్లు ప్రభుత్వ అనుమతితో కూడిన పురుగు మందులను రవాణా చేయాలని తెలియజేసారు. రసీదులు ఉన్న సరుకును మాత్రమే ట్రాన్స్ పోర్ట్ చేయాలని, లేనిచో ఆ సరుకుల రవాణాను నిలుపుదల చేయాలని ట్రాన్స్ పోర్ట్ యాజమాన్యానికి ఆదేశాలు జారి చేయడం జరిగింది.

# సంజీవిని అనాధ వృద్ధాశ్రమంలో వేదాంసి పుట్టినరోజు వేడుకలు



అగ్ని న్యూస్,కంభం: కంభం లోని గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ శివనాయక్, డాక్టర్ పద్మావతి బాయి (గైనకాలజిస్ట్) కుమార్తె వేదాంసి పుట్టినరోజు సందర్భంగా గిద్దలూరు పిఆర్ కాలనీలో ఉన్న సంజీవిని వృద్ధాశ్రమం, సంజీవిని ఎడ్యుకేషన్ గురుకుల స్వచ్ఛంద సేవా సంస్థ ఆశ్రమంలో ఉండే వృద్ధుల, చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి స్వీట్స్ ఫ్రూట్స్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఇంకా సంజీవిని ఎడ్యుకేషన్ స్వచ్ఛంద సేవా సంస్థలో చదువుకుంటున్న విద్యార్థులకు వారి అవసర నిమిత్తమై 10,000 రూపాయలు విలువ గల ట్రంకు పెట్టెలు బహూకరించారు. డాక్టర్ శివ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూడా ఇటువంటి ఆశ్రమాలకు, వృధా ఖర్చులు మానేసి చేయూత నివ్వాలని తెలియజేశారు.మన సంజీవిని వృద్ధాశ్రమం తరపున వేదాంసి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

# యువత విద్యతోపాటు దేశభక్తిని అలవర్చుకోవాలి



అగ్ని న్యూస్,మార్కాపురం: నేటి యువత ఆధునిక విద్యాభ్యాసంలో చురుకుగా ముందుకు సాగుతున్నారని, లక్షల్లో జీతాన్ని పొందే దిశగా అడుగులు వేస్తున్నారని ప్రపంచ స్థాయిలో భారత దేశ ఔన్నత్యాన్ని చాటుతున్నారని అదే క్రమంలో దేశభక్తిని అలవర్చుకోవడం ఆవశ్యమని, దేశ చరిత్రను సంస్కృతిని తెలుసుకుంటూ గౌరవిస్తూ ముందు తరాలకు అందించాలని ఆరెస్సెస్ జిల్లా సంపర్క ప్రముఖ్ కాళంరాజు రామకృష్ణ అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక శ్రీ సాధన డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ అధ్యక్షతన నిర్వహించిన కార్గిల్ దివస్ కార్యక్రమంలో కాళంరాజు రామకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు దేశభక్తి పట్ల, భారతీయులుగా నిర్వహించవలసిన ధర్మాల పట్ల ప్రత్యేక ప్రసంగం చేశారు. భారతీయులు ఇప్పటివరకు ఏ దేశాన్ని నష్ట పరచ లేదని, దోచు కోలేదని అన్ని మతాల వారిని సమదృష్టితో చూడడం భారతీయుల నర నరాలలో జీర్ణించు కుపోయిన సంస్కృతి అని ఈ సందర్భంగా తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ మాట్లాడుతూ మనం ఈరోజుకీ స్వేచ్ఛగా జీవనం గడపడం భారతదేశ సరిహద్దులలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సరైన ఆహార పానీయాలకు, వారి కుటుంబాలకు దూరంగా ఉంటూ రాత్రి పగలు తేడా లేకుండా భారత ప్రజలకు రక్షణ కవచంలా కాపలా ఉండే జవానుల త్యాగమని దీనిని మనం ప్రతిక్షణం గుర్తు పెట్టుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాళంరాజు రామకృష్ణ కార్గిల్ యుద్ధం జరిగిన పరిస్థితులను విద్యార్థులకు వివరించి చైతన్యం నింపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ తో పాటు ఆరెస్సెస్ ప్రతినిధి ఆనంద్,వైస్ ప్రిన్సిపల్ పి శ్రీధర్ కుమార్, క్యాంపస్ అండ్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ విభాగం సమన్వయకర్త కే పవన్ కుమార్, పరిశోధన విభాగం సమన్వయకర్త డాక్టర్ ఎం శేషు కుమార్, రసాయనిక శాస్త్ర విభాగాధిపతి పి శ్రీధర్, కంప్యూటర్ సైన్స్ ఉపన్యాసకులు పి మురళి, అకడమిక్ ఇన్చార్జ్ డా. పి ఆర్ కె ప్రసాద్, బి సి డి ఇ సమన్వయకర్త యం.వి రాఘవేంద్ర, అర్థశాస్త్ర విభాగాధిపతి జి రంగయ్య, ఇతర అధ్యాపకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.




# గిద్దలూరి ప్రశాంత్ కు హెచ్.ఎస్.సి యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం

అగ్ని న్యూస్,పొదిలి: పట్టణానికి చెందిన జర్నలిస్టు గిద్దలూరి ప్రశాంత్ కు అరుదైన గౌరవం దక్కింది.రోడ్డు ప్రమాదాలు , ప్రాణాపాయ స్థితిలో వున్న వారికి తన అంబులెన్సు లో వేగంగా వారికి అతి తక్కువ ఖర్చు తో తక్కువ సమయంలో హాస్పిటల్స్ తీసుకుని వెళ్ళి ఎంతో మంది క్షతగాత్రుల ప్రాణాలు కాపాడిన గిద్దలూరి ప్రశాంత్ సేవలను గుర్తించిన అమెరికాకు చెందిన హెలీ స్పిరిట్ క్రిస్టియన్ అసోసియేషన్ (హెచ్.ఎస్.సి) యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈ అవార్డును గురువారం తెలంగాణ రాష్ట్రం సికింద్రాబాద్ లో యూనివర్సిటీ కి చెందిన శాఖ భవనంలో జి ప్రశాంత్ కు యూనివర్సిటీ డైరెక్టర్ బిషప్ డాక్టర్ ఆనంద్ కుమార్ సత్కరించి గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు. నేటి యువకులు ప్రశాంత్ ను స్ఫూర్తిగా తీసుకుని సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ జర్నలిస్టు వృత్తిలో బయట తిరిగే క్రమంలో రోడ్డు ప్రమాదం లో వున్నా వారిని చుసి తనకు వచ్చే కొద్ది పాటి ఆదాయం ఏదో ఒకటి చేయాలి అనే ఆలోచన మొదలైంది అన్నారు. ఆయా కార్యక్రమాలను తన ఫ్రెండ్స్ సోషల్ మీడియాలో వైరల్ చేశారని అది గుర్తించిన హెచ్.ఎస్.సి యూనివర్సిటీ తనకు డాక్టరేట్ ప్రదానం చేసిందన్నారు. డాక్టరేట్ దక్కడం సేవా కార్యక్రమాల పట్ల బాధ్యతను మరింత పెంచిందని ప్రశాంత్ అన్నారు.గౌరవ డాక్టరేట్ రావడానికి సహకరించిన యూనివర్సిటీకి, సెలక్షన్ కమిటీకి, అవార్డు అందించిన పెద్దలకు , తాను చేస్తున్న సేవ కార్యక్రమలకు సహకరించిన మిత్రులకు శ్రేయోభిలాషులుకు డాక్టర్ గిద్దలూరి ప్రశాంత్ కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టు సేవా కార్యక్రమాలను గుర్తించి డాక్టరేట్ గౌరవం అందుకున్న ప్రశాంత్ ను మండల నాయకులు, జర్నలిస్టులు, ప్రజలు, అభిమానులు ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో ఇలాంటి ఎన్నో అరుదైన గౌరవ డాక్టరేట్లు దక్కించుకోవాలని ప్రజలకు మరెన్నో సేవలు చేయాలని వారు ఆకాంక్షించారు.

## కౌలు రైతుల జాబితా విడుదల చేసిన ఏఓ



అగ్ని న్యూస్,పెద్దారవీడు: కౌలు కార్డు తీసుకున్న రైతులకు పంటపైన బ్యాంకు రుణాలు కూడా ఇవ్వడం జరుగుతుందని పెద్దారవీడు మండల వ్యవసాయ అధికారిణి బుజ్జి బాయి తెలిపారు.శుక్రవారం పెద్దారవీడు వ్యవసాయ అధికారిని గొబ్బురు, దేవరాజు గట్టు లో గల కౌలు రైతుల జాబితాను దేవరాజు గట్టు కెనరా బ్యాంక్ యందు సమర్పించి ఈ కౌలు రైతులకు తప్పనిసరిగా పంటలోను( క్రాప్ లోన్) ఇవ్వవలసిందిగా కలెక్టర్ ఆదేశాలు ఇవ్వడం జరిగినది అని బ్యాంక్ మేనేజర్ కు తెలియజేశారు. మండలంలో గల కౌలు రైతులకు రెవెన్యూ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వీఆర్వో సిసిఆర్సి కార్డులు ఇవ్వడం జరుగుతుందని దీని కొరకు గ్రామంలోని సచివాలయం దగ్గరికి వెళ్లి విఆర్ఓ నుండి దరఖాస్తు చేసుకొని కౌలు కార్డును తీసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా కౌలు కార్డులపై ఏమైనా సందేహాలనుచో మీ గ్రామంలోని రైతు సేవ కేంద్రంలో గల వ్యవసాయ సహాయకులను సంప్రదించి తెలుసుకోవచ్చని ఈ కౌలు కార్డులు రెవెన్యూ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కే.బుజ్జి బాయి తో పాటు దేవరాజు గట్టు కెనరా బ్యాంక్ మేనేజర్, దేవరాజు గట్టు వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న తహసిల్దార్ కు సన్మానం



అగ్ని న్యూస్,గిద్దలూరు: 2024 జనరల్ ఎలక్షన్స్ నిమిత్తం గుంటూరు జిల్లా నుండి బదిలీపై ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలానికి వచ్చి ఎలక్షన్స్ ఏటువంటి అవాంతరాలు జరగకుండా సజావుగా జరిపించి మళ్ళీ సొంత జిల్లాకి బదిలీపై వెళ్తున్న తహశీల్దార్ జి. సిద్ధార్థ ను శుక్రవారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆఫీస్ సిబ్బంది ఇన్చార్జి తహసీల్దార్ షేక్ ముస్తాక్, డిప్యూటీ తహశీల్దార్ ఏ ఎం వి వి సుబ్బారావు, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ జె. వెంకటయ్య, ఎలక్షన్ సీనియర్ సహాయకులు జి. భాస్కర్, వి ఆర్ ఓ సంఘ జిల్లా అధ్యక్షులు వై. పి. రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.




## నేటి విద్యా విధానం డిజిటల్ టెక్నాలజీ తో మమేకం

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: నేటి విద్యా విధానం డిజిటల్ టెక్నాలజీ తో మమేకమైందని యం ఈ ఓ లు పి ఆంజనేయులు, మల్లు నాయక్ లు తెలిపారు. శిక్షా సప్తాహ (విద్యా వారోత్సవాలు) లలో భాగంగా 5 వ రోజు డిజిటల్ వనరుల వినియోగం పై అవగాహన ప్రదర్శన కార్యక్రమాలు అన్ని పాఠశాలలో నిర్వహించినట్లు వారు తెలిపారు. యర్రగొండపాలెం బాలికల ఉన్నత పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరై విద్యార్థులకు నేటి కాలంలో డిజిటల్ వనరులు మన జీవితంలో ఎలా భాగస్వామ్య మయ్యాయో వివరించారు. డిజిటల్ వనరుల ద్వారా నేటి కాలంలో మన పాఠశాలలలోనే చాలా కార్యక్రమాలు ఉపయోగిస్తున్నామని, తరగతి గదిలోని ఐ ఎఫ్ బి పానల్స్ డిజిటల్ బోర్డులు , అలాగే పాఠ్య పుస్తకాలలోని క్యూ ఆర్ కోడ్ లు ఉపయోగించుకుని పాఠ్యాంశ విశ్లేషణ ,టాబ్ ల ద్వారా బోధన యూ ట్యూబ్ పాఠాలు , విద్యార్థుల, ఉపాధ్యాయుల ఆన్ లైన్ హాజరు నిత్యజీవితంలో ఒక భాగమైన ఫోన్ , అంతేగాక ప్రతీ చిన్న విషయానికి అవసరమైన డబ్బులు కూడా నేడు ఫోన్ పే , గూగుల్ పే మొదలైన వాటి ద్వారా డిజిటల్ రంగంపై ఆధారపడి ఉన్నామన్నారు.కాలానుగుణంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా జీవితాన్ని మార్చుకోవాలని , డిజిటల్ రంగం మంచిగా ఉపయోగించుకుంటే చాలా ఉపయోగమనీ , సరిగా ఉపయోగించుకోక పోతే అనేక సమస్యలు ఈ డిజిటల్ రంగం కారణమవుతుందన్నారు. యం పి పి ఎస్ వై పాలెం లో స్మార్ట్ టీవీ ద్వార విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు.యం ఈ ఓ మల్లు నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు టాబ్ లు , ఫోన్ లు వాడుతున్నా ఇంటి వద్ద తల్లిదండ్రులు పిల్లలు ఫోన్ లలో ఏం చూస్తున్నారో పరిశీలిస్తుండాలనీ , అలాగే పాఠశాలలలో టాబ్ లు వాడితే దుర్వినియోగం కాకుండా చూడాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.పాఠశాలలో హెచ్ యం రమాదేవి విద్యార్థులకు టెక్నాలజీ ద్వారా చక్కని మార్గ నిర్దేశం చేస్తున్న ఉపాధ్యాయులను అభినందించారు. పాఠశాలలలో ని విద్యార్థులు స్వంతంగా రెండు రకాల యాప్ లు ప్రణీత్ అనే విద్యార్థి ఫ్లయింగ్ బాక్స్ గేమ్ యాప్, జాన్సన్ అనే విద్యార్ధి కేలిక్యులేటర్ అప్ లు రూపొందించారని చక్కని ప్రతిభకు నిదర్శనమని ఇవేకాక ఇంకా డిజిటల్ ప్రాజెక్టులు అంతరిక్ష రాకెట్, మైక్రోస్కోప్ వర్షపునీటి అలారం మొదలైనవి వారి శాస్త్రీయ దృక్కోణానికి నిదర్శనమనీ యం ఈ ఓ అంజనేయులు అభినందించారు. మండలంలోని అన్ని పాఠశాలలో విద్యార్థుల స్థాయి ఆధారంగా స్మార్ట్ టీవీ లు, ఐ ఎఫ్ బి ప్యానెల్స్ ఉపయోగించి , తరగతుల బోధన జరిగింది. ఆట పాటలతో విద్యార్థులు చక్కగా అలరించారు.ఈ కార్యక్రమంలో యం ఈ ఓతో పాటు ప్రధానోపాధ్యాయురాలు , ఉపాధ్యాయులు బ్రహ్మయ్య, కార్తీక్, మాథ్యూస్ సి ఆర్ యం టీలు తదితరులు పాల్గొన్నారు.




## జగనన్న కాలనీలో త్రాగు నీటి కోసం జనం అగచాట్లు

- ఖాళీ బిందెలతో నిరసన

అగ్ని న్యూస్,రాచర్ల: మండలంలోని జగనన్న కాలనీలో త్రాగునీటి కష్టాలతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. తాగునీటి కష్టాలు తీర్చాలని కాలనీవాసులు ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జగనన్న కాలనీవాసులు మాట్లాడుతూ మూడు నెలల క్రితం బోరు చెడిపోయిందని అప్పటి నుంచి నీటి కష్టాలతో అల్లాడుతున్నామని అధికారులకు ,పాలకులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.మా కాలనీ తిప్ప పై గృహాలు ఉన్నాయాని, త్రాగు నీటిని తెచ్చుకోవాలంటే కింది నుంచి పైకి రావాలంటే తీవ్రమైన ఇబ్బందులు గురవుతున్నామని వాపోయారు. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు పాలకులు స్పందించి మా కాలనీలో నీటి కష్టాలు తీర్చాలని కాలనీవాసులు కోరారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy



# పద్యానికి ప్రాణం పోయండి

## - పద్యపూరణ, ప్రతిపదార్థం ప్రశ్నలను పునరుద్ధరించండి

## - పండిత పరిషత్ విజ్ఞప్తి

అగ్ని న్యూస్,మార్కాపురం: పద్యం తెలుగు వాడి ఆస్తి ..పద్యం తెలుగుభాష సొత్తు.. తెలుగు అంటే కమ్మనైన పద్యాలు అని పద్యాలకు ప్రాణం పోయాలని పండిత పరిషత్ ప్రధాన కార్యదర్శి యం.రవిచంద్ర కుమార్, అధ్యక్షులు యన్. సంపత్ కృష్ణ లు కోరారు.పద్యం తెలుగు భాషకు, తెలుగు జాతికి జీవనాడి అని పద్యం ఒక లయను, హృద్యమైన గమనాన్ని కలిగి ధారణకు అనుకూలంగా పండిత పామర జనరంజకమై, అఖండ జ్యోతిలా శతాబ్దాలుగా వెలుగుతూనే ఉన్నదని తెలిపారు.విద్యార్థులలో ధారణ శక్తిని ముఖ్యంగా విలువలను పెంపొందింప చేయడానికి పద్యం యొక్క పాత్ర అమోఘం అని అలాంటి పద్యాన్ని తెలుగులో ఉత్తీర్ణతా శాతం పెంచాలనే నెపంతో, క్రమంగా విద్యార్థులకు దూరం చేస్తుండడం బాధాకరమాన్నారు.తెలుగు వాచకాలలో ప్రాచీన, ఆధునిక పద్యాలను, శతక పద్యాలను పాఠ్యాంశాలుగా పేర్కొంటూ, పరీక్షలలో మాత్ర పద్యం, ప్రతి పదార్థం ప్రశ్నలను తొలగించడం అశాస్త్రీయం మని పరీక్షలలో పద్యం, ప్రతి పదార్థం ప్రశ్నలు ఇవ్వరు అని తెలిసిన తర్వాత విద్యార్థులు కూడా పద్యాలను నేర్చుకోవడానికి సుముఖత చూపారని ఆవేదన వ్యక్తం చేశారు.మన రాష్ట్రంలో సీబీఎస్ఈ పాఠశాలల్లో, కాంపోజిట్ తెలుగు చదువుతున్న విద్యార్థులకు ప్రతి పదార్థం వ్రాయమని ప్రశ్నలు ఇస్తారని మిగిలిన పాఠశాలల్లో ఈ ప్రతి పదార్థం ప్రశ్నలు తొలగించారని ఎందుకీ వివక్ష..? అని ప్రశ్నించారు.పల్లెప్రాంతాల్లో నిరక్షరాస్యులు కూడా గొంతెత్తి చెల్లియో చెల్లకో.... అని భక్తయోగ పదన్యాసి.... అని పుడమిపులకరించేలా ఆలపించేది మన తెలుగు పద్య మని అంత గుర్తింపు పొందిన పద్యాన్ని ఈతరం విద్యార్థులకు దూరం చేయడం అన్యాయమని తెలుగుభాషకు చేస్తున్న ద్రోహమని వారు తెలిపారు.ఈ విధంగా మాతృభాష సంస్కృతీ సంప్రదాయాలకు మంగళంపాడిన పరీక్షల విధానంలో వెంటనే చర్యలు చేపట్టి పద్యపూరణ - భావం, ప్రతిపదార్థం ప్రశ్నలను పునరుద్ధరించాలని, తెలుగుభాషకు పద్యానికి సముచితమైన గౌరవం కల్పించవలసిందిగా వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# రాయితీపై కంది విత్తనాలు పంపిణీ




అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల: దోర్నాల మండలం లోని చిన్నదోర్నాల గ్రామం లో 30 శాతం రాయితీ పై కంది ఎల్ ఆర్ జి 52 రకాన్ని గ్రామ సర్పంచ్ గుండారెడ్డి పోలమ్మ చేతుల మీదుగా శుక్రవారం నాడు పంపిణి చేయడము జరిగింది.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతు దోర్నాల మండలానికి 10 క్వింటాలు కంది విత్తనాలు మంజూరు అయినందున కావలసిన రైతులు పట్టాదారు పసుపుస్తకం, ఆధార్ కార్డు నకలు, ఫోన్ నెంబర్ తీసుకొని కంది విత్తనాలు పొందాలని తెలిపారు. కంది విత్తనాలు పూర్తి ఖరీదు ఒక కేజీ 139 80 రాయితీ -41.94 రైతువాట 97.86 30శాతం రాయితి కలదు.కావున కావలసిన రైతులు కంది విత్తనాలు తీసుకోవాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు, యం. రాజేంద్ర ప్రసాద్, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## ఏబీవీపీ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్







అగ్ని న్యూస్, మార్కాపురం: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మార్కాపురం నగర శాఖ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ దినోత్సవాన్ని శ్రీ గౌతమి కళాశాల నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నగర కార్యవాహ అంజి రెడ్డి మాట్లాడుతూ కార్గిల్ కొండల్లో పాకిస్థాన్ సైనికులపై విజయం సాధించి 25 సంవత్సరాలు అయింది అని అన్నారు. 25 వ వసంతం లోకి అడుగుపెట్టిన సందర్భంగా వీర జవాన్లను స్మరించుకుంటూ విద్యార్థులు వారి యొక్క ఆశయాలు సాధించే దిశగా దేశహితం కోసం పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి పవన్ కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## టన్నెల్స్ ను సందర్శించిన ఎం ఎల్ ఏ కోట్ల

అగ్ని న్యూస్, దోర్నాల: మండలం లోని కొత్తూరు గ్రామం వద్ద నిర్మాణం లో వున్న వెలుగొండ ప్రాజెక్ట్ టన్నెల్స్ ను శుక్రవారం డోన్ శాసనసభ్యులు కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా అయన ప్రాజెక్ట్ నిర్మాణం ఎంత వరకు జరిగింది ఇంకా ఎంత పని పెండింగ్ వుంది అదేవిదంగా ఈ ప్రాజెక్ట్ వలన ఎన్ని ఎకరాలు సాగు లోకి వస్తాయి ఎంత జనాభాకు తాగు నీరు అందిస్తుంది అనే వివరాలు ప్రాజెక్ట్ అధికారులను అడిగి తెలుసుకోవడం జరిగిందిఈ సందర్శన లో అయన తో పాటు దోర్నాల మండల టి డి పి కన్వీనర్ యేరువ మల్లికార్జునరెడ్డి, సీనియర్ నాయకులు బట్టు సుధాకర్ రెడ్డి ల ఆధ్వర్యంలో ఎం ఎల్ ఏ కు ప్రాజెక్ట్ వద్ద ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో నాయకులు కొప్పుల వెంకట సుబ్బారెడ్డి, షే క్ వలి, బొచ్చు వీరారెడ్డి, మంజూర్, కడిమెట్ల శ్రీనివాసయాదవ్, బట్టు రిత్విక్ రెడ్డి, గోవింద్, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ దామోదర్ ను కలిసిన ఎమ్మెల్యే కందుల



అగ్ని న్యూస్, ఒంగోలు: జిల్లా ఎస్పీ ఎఆర్ దామోదర్ ను ఆయన కార్యాలయంలో మార్క్ ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి నియోజకవర్గం లోని పలు విషయాలు జిల్లా ఎస్పీ దృష్టిలో ఉంచారు. ఎస్పీ ని కలిసిన వారిలో ఎమ్మెల్యే కందుల తో పాటు టీడీపీ నాయకులు పరమేశ్వర రెడ్డి కూడా ఉన్నారు.



# జగన్ నీ బండారం బయట పెడతా..!



### - ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర వ్యాఖ్యలు

అగ్ని న్యూస్,అమరావతి: ఇటీవల కాలంలో రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన 45 రోజుల్లోనే 36 మంది వైసీపీ నాయకులను హత్య చేశారని.. చెబుతున్న జగన్‌ను ఉద్దేశించి చంద్రబాబు తీవ్రస్థాయిలో ఫైరయ్యారు."నీకు దమ్ము ధైర్యం, సిగ్గు, లజ్జ అనేవి ఉంటే.. ఆ 36 మంది పేర్లు బయట పెట్టు. నేను చర్యలు తీసుకుంటా. లేకపోతే.. అన్నీ కట్టిపెట్టి తాడేపల్లిలో ఉండు" అని చంద్రబాబు తీవ్రస్థాయిలో వ్యాఖ్యానించారు.

"ఈ పెద్ద మనిషి.. గవర్నర్ దగ్గరకు వెళ్లాడట. రాష్ట్రంలో 36 మంది చచ్చిపోయారని చెప్పాడట. నేను చెబుతున్నా.. నీకు సిగ్గుంటే.. ముందు అసెంబ్లీకి రా! వచ్చి ఇక్కడ మాట్లాడు. నీ హయాంలో ఎంత మంది మా వాళ్లను పొట్టన పెట్టుకున్నావో నేను కూడా చెబుతా. ఇప్పటికే వారి పేర్లు, ఊర్లు.. అడ్రస్‌లు సహా నీకు ఇచ్చాం. మళ్లీ ఇస్తాం. ఆ కేసులన్నీ తిరగదోడుతున్నాం. ఏ ఒక్కరినీ వదిలి పెట్టను. ఇలా ఢిల్లీ వెళ్లి దొంగ ఏడుపులు, నంగి నంగి మాటలు చెప్పడం కాదు. దమ్ముంటే ధైర్యం ఉంటే.. అసెంబ్లీకి రా!" అని సవాల్ రువ్వారు.

### చంపినోడెవడు–చచ్చినోడెవడు!

వినుకొండలో జరిగిన దారుణ హత్యపై సీఎం చంద్రబాబు స్పందించారు. అసలు చంపినోడెవడు? చచ్చినోడెవడు? అని ప్రశ్నించారు. ఇద్దరూ నిన్న మొన్నటి వరకు నీ పార్టీలోనే ఉన్నారా? లేరా? అని జగన్‌ను ఉద్దేశించి ప్రశ్నించారు. " రషీద్ ఇంటికి వెళ్లి దొంగ ఏడుపులు ఏడుస్తాడు.. అక్కడికి వెళ్లి మా పథకాల గురించి మాట్లాడతాడు. అసెంబ్లీకి వచ్చే దమ్ము లేదు కానీ.. నాటకాలు ఆడేందుకు మాత్రం ఉంది. రషీద్ అనేవాడిని చంపిన వాళ్లను అరెస్టు చేశాం" అని చంద్రబాబు తెలిపారు.

### నీ ముసుగు తీస్తా..

"జగన్ నీ ముసుగు తీస్తా. నీ బండారం బట్టబయలు చేస్తా. నువ్వు నేరస్తుడివి. రాష్ట్రాన్ని సర్వనాశనం చేశావ్. ప్రజాస్వామ్యం అంటే.. రాజకీయాల ముసుగులో వ్యక్తిగత కక్షలు తీర్చుకోవడం కాదు.తప్పుడు ఆరోపణలు చేయడం కాదు నీ ముసుగు తీస్తా.. నేరస్తులను నేరస్తులుగానే చూస్తా. జాగ్రత్త" అని చంద్రబాబు హెచ్చరించారు.

# తనికెళ్ళ భరణి కి గౌరవ డాక్టరేట్



### - ఆగష్టు 3న ప్రధానం

అగ్ని న్యూస్, తెలంగాణ: ప్రముఖ నటుడు, రచయిత, దర్శకుడు తనికెళ్ల భరణికి వరంగల్ ఎస్ఆర్ యూనివర్శిటీ గౌరవ డాక్టరేట్‌ను ప్రకటించింది. ఆయన దాదాపు 800కు పైగా సినిమాల్లో నటించి ప్రేక్షకుల్లో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. 52 సినిమాలకు మాటలు అందించారు. 'సముద్రం' సినిమాకు ఉత్తమ విలన్‌గా, 'నువ్వు నేను' చిత్రానికి ఉత్తమ క్యారెక్టర్ ఆర్టిస్టుగా, 'గ్రహణం' చిత్రంతో ఉత్తమ నటుడిగా, 'మిథునం' సినిమాకుగాను ఉత్తమ రచయిత, ఉత్తమ దర్శకుడిగా నంది అవార్డులను అందుకున్నారు. ఆగస్టు 3న వరంగల్‌లో జరిగే యూనివర్శిటీ స్నాతకోత్సవంలో తనికెళ్ల భరణికి డాక్టరేట్‌ను ప్రదానం చేయనున్నారు.



... Enter to Learn – Leave to Serve ...

# ANDHRA KESARI VIDYA KENDRAM

# AKVK

## Junior, Degree & P.G. College

**PRIVATE COLLEGE**

Anjaiah Road, Ongole,
Prakasam Dist. A.P. 523 002
Cell : 833104 1187
833104 1188




**ADMISSIONS OPEN**
2024-2025

**INTERMEDIATE**
M.P.C | C.E.C
Bi.P.C | H.E.C
M.E.C | M.L.T

**DEGREE COURSES**
B.Sc | B.C.A
B.Com | B.A

**PG COURSES**
M.Sc
M.Com



Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)